క్లుప్తంగా

ఫౌండేషన్ సేవలు అభినందనీయం



వైద్యశిబిరం ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్

భువనగిరిటౌన్ : జిల్లా వ్యాప్తంగా చావా ఫౌండేషన్, ఆర్‌కే ఆసుపత్రి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులు నిర్వహించిన వైద్యశిబిరంలో ఆయన పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. హెల్త్ క్యాంపులను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, ఆర్‌కె ఆసుపత్రి ఎండీ డాక్టర్ చావా రాజ్‌కుమార్, డాక్టర్ చావా అశ్లేష్, డాక్టర్లు గంగధర్, వైద్యసిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దటూరు వాసికి డాక్టరేట్



డాక్టరేట్ పొందిన సిద్దగాని సరిత

వలిగొండ : మండలంలోని ప్రొద్దటూరు గ్రామానికి చెందిన సిద్ధగాని సరిత మహాత్మా గాంధీ యూనివర్సిటీ నుంచి శనివారం పీహెచ్‌డీ పొందారు. ఎంజీ యూనివర్సిటీ నుంచి శ్రామిక స్త్రీ జీవన చిత్రణ అనే అంశంపై పీహెచ్‌డీ పూర్తిచేయడంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం డాక్టరేట్ ప్రదానం చేశారు. డాక్టరేట్ సాధించిన సరితను పలువురు అభినందించారు.

స్వర్ణగిరిలో మహాలక్ష్మి హవనం



మహాలక్ష్మి హవనంలో పాల్గొన్న ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు

భువనగిరి : పట్టణ శివారులోని స్వర్ణగిరి క్షేత్రంలో గల శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఆలయ అర్చకులు మహాలక్ష్మి హవనం కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా పద్మావతి అమ్మవారికి నవకలశ పంచామృతాభిషేకం, స్వామివారికి నిత్యకల్యాణ మహోత్సవం, మధ్యాహ్నం సుమారు 4వేల మందికి అన్నప్రసాద వితరణ, సాయంత్రం తిరువీధి ఉత్సవసేవ, జల నారాయణ స్వామి మంగళహారతుల సమర్పన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

అరుణ్‌కుమార్‌కు సన్మానం



అరుణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్ సభ్యులు

భూదాన్‌పోచంపల్లి : స్కీమాటిక్ ఇంటర్‌వెన్షన్స్, ప్రొడక్ట్ అండ్ డిజైన్ డెవలప్‌మెంట్ జాతీయ అవార్డుకు ఎంపికైన హైదరాబాద్ వీవర్స్ సర్వీస్ సెంటర్ రీజినల్ హెడ్‌ఆఫీస్ ఫర్ డెవలప్‌మెంట్ కమిషనర్ ఫర్ హ్యాండ్లూమ్ డాక్టర్ అరుణ్‌కుమార్‌ను శనివారం హైదరాబాద్‌లో పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్ ఆధ్వర్యంలో సన్మానించారు. సన్మానించిన వారిలో గౌరవ అధ్యక్షుడు కర్నాటి బాలరాజు, ప్రధాన కార్యదర్శి ముస్కూరి నర్సింహ, ఉపాధ్యక్షుడు ఈపూరి ముత్యాలు, కుడికాల రాంనర్సింహ, కోశాధికారి మంగళపల్లి రమేశ్, సహాయ కార్యదర్శి గంజి బాలరాజు, కొండగట్ల శంకరయ్య, సీత కృష్ణ, వేముల నరేశ్, భాస్కర్ ఉన్నారు.

మొక్కల సంరక్షణపై విద్యార్థులు దృష్టిపెట్టాలి



మొక్క నాటుతున్న కమిషనర్ శ్రీనివాస్

ఆలేరు : పాఠశాలల్లో నాటే మొక్కల సంరక్షణపై విద్యార్థులు దృష్టిపెట్టాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జగన్‌మోహన్, హెచ్‌ఎం దాసరి మంజుల, ఎన్‌సీసీ అధికారి వెంకటేష్, ఉపాధ్యాయుడు మేఘరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుటుంబానికి చేయూత

రాజాపేట : మండలంలోని జాల గ్రామానికి చెందిన మొగిలి లక్ష్మి ఇటీవల మృతి చెందింది. శనివారం జాల మైసమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.8వేల 500ల నగదు అందజేశారు. కార్యక్రమంలో గుంటి మధుసూదన్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పల్లెల్లో పడకేసిన ‘ప్రత్యేక’ పాలన

- పంచాయతీలను పట్టించుకోని ప్రత్యేకాధికారులు
- వేధిస్తున్న నిధుల కొరత
- గ్రామాల్లో పేరుకుపోతున్న సమస్యలు
- కార్యదర్శులకు భారంగా నిర్వహణ



చౌదర్‌పల్లిలో నిధులు లేక మరమ్మతులకు నోచుకోని బోరుమోటార్

బొమ్మలరామారం : పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలన పడకేసింది. ఒక్కో అధికారికి మూడు, నాలుగు పంచాయతీల బాధ్యతలను అప్పగించడంతో వారు సదరు గ్రామాలకు చుట్టపు చూపుగా వస్తున్నారు. దీంతో పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారుతుంది. అదే విధంగా గ్రామపంచాయతీల్లో నిధులలేమితో పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారింది. నిధుల సమస్యతో అత్యవసర పనుల కోసం పంచాయతీ కార్యదర్శులే సొంత నిధులు, అందిన కాడికి అప్పులు చేస్తూ నిర్వహణ భారం మోస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం ట్రాక్టర్‌లో డీజిల్ కొనుగోలుకు సైతం తిప్పలు పడుతున్నారు. కొన్ని గ్రామాలలో చెత్త సేకరణ మొక్కుబడిగా నిర్వహిస్తూ ట్రాక్టర్ వినియోగాన్ని తగ్గిస్తున్నారు.

భారంగా పంచాయతీల నిర్వహణ..

గ్రామాల్లోని వీధిదీపాలు, మంచినీటి పైప్‌లైన్ మరమ్మతులు, పంచాయతీ కార్మికుల వేతనాలు, ట్రాక్టర్ డీజిల్‌లాంటి ఖర్చులు తడిసి మోపెడుఅవుతున్నాయి. విధిలేని పరిస్థితిలో పంచాయతీ కార్యదర్శులే తెలిసిన చోట చేబదులు, అప్పులు చేస్తు తిప్పలు పడుతూ నెట్టుకొస్తున్నారు. అయినా నిధులు సరిపోకపోవడంతో గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోతున్నాయి.

నిధులు లేవితో అవస్థలు..

పంచాయతీలకు రావాల్సిన స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులతో పాటు 15వ ఆర్థిక సంఘం నిధులు రాక రెండేళ్లు గడుస్తున్నాయి. జీపీ జనరల్ కోసం అడపదడపా గ్రామాల్లో వసూలు చేసిన పన్నులు ఎస్టీఓలో జమ చేస్తే ఆ ఖాతాలు సైతం ఫ్రిజింగ్‌లో ఉన్నాయి.

వివిధ పనులకు లక్షన్నర అప్పు చేశా



మర్యాల మేజర్ గ్రామపంచాయతీ కావడంతో నిత్యం నిర్వహణ భారం పెరగడంతో స్వతహాగా లక్షన్నర అప్పు చేశా. గ్రామంలో రోడ్డు విస్తరణ పనుల్లో మంచి నీటి పైప్‌లైన్‌లు తరుచూ మరమ్మతులకు గురవుతున్నాయి. బోరు మోటార్‌ల మరమ్మతులకు, పంచాయతీ ట్రాక్టర్ డీజిల్‌కు, పారిశుద్ధ్య కార్మికుల వేతనాలకు, వీధిదీపాల నిర్వహణ నిధులు సరిపోవడంలేదు. జీపీ నిర్వహణ కోసం విధిలేని పరిస్థితిలో సొంతంగా క్రెడిట్ కార్డులను సైతం వాడాల్సిన పరిస్థితి నెలకొంది.

– బోగ గణేష్, పంచాయతీ కార్యదర్శి మర్యాల

15 రోజులుగా మరమ్మతులకు నోచుకోలేదు



చౌదర్‌పల్లి గ్రామంలో మోటార్ పంప్‌సెట్ కాలిపోతే 15రోజులుగా మరమ్మతులు నోచుకోలేదు. దీంతో గ్రామంలో నీటి ఎద్దడి సమస్య తీవ్రంగా మారింది. సమస్య పరిష్కారం కోసం పంచాయతీ కార్యదర్శిని సంప్రదిస్తే నిధుల కొరతతో మరమ్మతులకు డబ్బులేక పనులు సకాలంలో చేయలేకపోతున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి బోరు మోటారు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించాలి.

– గుర్రం ప్రవీణ్‌రెడ్డి, చౌదర్‌పల్లి

ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుచుకుంటాం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట రూరల్ : డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో అధిక స్థానాలు గెలుచుకుంటామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, సన్నబియ్యం అందజేస్తూ నిరుపేదల కలను నిజం చేస్తున్నామన్నారు. గంధమల్ల రిజర్వాయర్ పనులు కూడా ప్రారంభించామన్నారు. అదే విధంగా దాతర్‌పల్లి, మల్లాపురం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, పార్టీ మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ, బీర్ల శంకర్, దుంబాల వెంకట్‌రెడ్డి, శిఖ ఉపేందర్, కాల్నె భాస్కర్, శిఖ అరవింద్, భూషోల్ల శ్రీనివాస్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గోపి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బందారపు భిక్షపతి, గుండ్లపల్లి భరత్‌గౌడ్, ముఖ్యర్ల మల్లేష్‌యాదవ్, ఎరుకల హేమేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

యాదగిరిగుట్ట : నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలు విరివిగా నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ శరత్ యామిని, మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, బందారపు భిక్షపతి, నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, ముక్కెర్ల మల్లేష్, ఎరుకల హేమేందర్, గుర్ల నరేష్, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగంలో సమూల మార్పులు అవసరం

- మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



మిర్యాల దామోదర్ దంపతులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, నాయకులు, తదితరులు

ఆత్మకూరు(ఎం) : ప్రభుత్వ బడులు బాగుపడాలంటే విద్యారంగంలో సమూలమైన మార్పులు చేయాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కూరెళ్లలో జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మిర్యాల దామోదర్ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 16వేల ప్రైమరీ పాఠశాలల ఉంటే అందులో 12వేల పాఠశాలల్లో ఒకరిద్దరు ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ విద్య అంతం అయినప్పుడే ప్రభుత్వ విద్య బతుకుతుందన్నారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి మాట్లాడారు. మిర్యాల దామోదర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ చేస్తున్న మిర్యాల దామోదర్–లక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ డాక్టర్ పిల్లల మర్రి రాములు, ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి, విజ్ఞాన దర్శిని ఫౌండర్ తాటి రమేష్, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖరరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, మాజీ వైస్‌ఎంపీపీ భాషబోయిన పద్మ, ఏఏపీఎస్ చైర్మన్ భాషబోయిన భారతమ్మ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్

భువనగిరి : పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కార్గిల్ విజయ్ దివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాగడాల ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు అమర జవాన్ల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్, రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్, పడమటి జగన్మోహన్‌రెడ్డి, జిల్లా నాయకులు చందా మహేందర్‌గుప్తా, చంద్రశేఖర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సుర్వి శ్రీనివాస్, దయ్యాల కుమార్, బట్టు క్రాంతికుమార్, మంగు నర్సింగ్‌రావు, జైహింద్ కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణంలో కార్గిల్ విజయ్ దివాస్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యుద్ధంలో ప్రాణాలు అర్పించిన వారి చిత్రపటాలకు కాంగ్రెస్ సేవాదళ్ అధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో బర్రె జహంగీర్, పిట్టల బాలరాజ్, సామల రవీందర్, డీఎస్ చారి, సేవాదళ్, డాకురి ప్రకాష్, ఎనగండ్ల సుధాకర్, నాగారం శంకర్, సిరికొండ శివకుమార్, గ్యాస్ చిన్న, గోనె గోపి, కుంచం రాజు, పడిగం శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

ఆడపిల్లల ఆత్మరక్షణకు జూడో దోహదం



ఎన్నికల్లో పాల్గొన్న కైలాష్ యాదవ్, నాయకులు

బీబీనగర్ : ఆడపిల్లల అత్మరక్షణకు జూడో ఎంతగానో దోహదపడుతుందని, చిన్నారులంతా క్రీడను నేర్చుకోవాలని తెలంగాణ జూడో క్రీడా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కైలాష్‌యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల సాయి మోహిత్ మెమోరియల్ హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లా జూడో అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. జూడో క్రీడా పట్ల విశేష ఆదరణ వస్తుందని గ్రామగ్రామాన క్రీడా శిక్షణా కేంద్రాలు, అకాడమీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని జూడో క్రీడను మరింత అభివృద్ధి చేసి క్రీడాకారులు ఒలంపిక్ స్థాయికి ఎదిగేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో క్రీడా మండలి జిల్లా అధికారి ధనుంజయులు, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం సహాయ కార్యదర్శి పర్వీజ్, జూడో సంఘం పరిశీలకులు సంతోష్, రాము, సంపత్ పాల్గొన్నారు. అనంతరం జూడో జిల్లా అధ్యక్షుడిగా దేవులపల్లి బ్రహ్మం, ప్రధాన కార్యదర్శిగా సోహెల్, కోశాధికారిగా రితిక్‌సాగర్, ఉపాధ్యక్షులుగా బాలకృష్ణ, రాకేష్‌ను ఎన్నుకున్నారు.

శ్రీరుక్మిణి పాండురంగస్వామి కల్యాణం



కల్యాణతంతులో తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని శ్రీపాండురంగ స్వామి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం శ్రీరుక్మిణి, పాండురంగస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి మేలుకొలుపు, పతాకావిష్కరణ, యజ్ఞం నిర్వహించారు. అనంతరం శ్రీమార్కండేశ్వరస్వామికి అభిషేకం, సీతారామచంద్రస్వామి పూజ, శ్రీ భ్రమరాంభదేవికి కుంకుమార్చన, హనుమాన్ అభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సీత సత్యనారాయణ, నర్సింహ, గుర్రం కృష్ణ, నాగేశ్వర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా క్యాంటిన్ టెండర్ రద్దు చేయాలి



యాదగిరి ఆలయ డిప్యూటీ ఈఓకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట : యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి కొండపైన ఇచ్చిన ఇందిరా మహిళా క్యాంటిన్ టెండర్‌ను రద్దు చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన డిప్యూటీ ఈఓ భాస్కర్‌శర్మకు శనివారం వినతిపత్రం అందజేశారు. అందుకు ముందు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేవస్థానం ఇటీవల విడుదల చేసిన టెండర్లలో ఇందిరా మహిళా క్యాంటీన్ పేరుతో దుకాణం కేటాయించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. యాదగిరి దేవస్థానం కేంద్రంగా ప్రభుత్వం రాజకీయాలు చేయడం దారుణమన్నారు. తక్షణమే టెండర్‌ను రద్దు చేయాలని, లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాధూరి అచ్చయ్య, మాజీ మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆకుల చంద్రమౌళి, పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్, కార్యదర్శులు సత్యనారాయణ, సురేష్, సీనియర్ నాయకులు నల్ల వెంకట్‌రెడ్డి, సుడుగు రాజిరెడ్డి, బోడ బుచ్చిబాబు, వంశీ, నవీన్, కొన్నె ప్రశాంత్, సంద ప్రవీణ్, కర్రె శ్యాం, శ్రీనాథ్ తదితరులున్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలని రాస్తారోకో



రోడ్డుపై వరినాట్లు వేస్తున్న నాయకులు

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలో అసంపూర్తిగా ఉన్న మోత్కూరు–రాజన్నగూడెం రహదారి పనులను వెంటనే పూర్తి చేయాలని బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రోడ్డుపై వరినాట్లు వేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో రూ.5.80కోట్లతో పనులు ప్రారంభించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మరలా శంకుస్థాపన చేసి 18నెలలు కావస్తున్నా నేటికీ రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, నాయకులు మంచె గోవర్ధన్, పురుగుల మల్లయ్య, యువజన నాయకులు కూరెళ్ల పరమేష్, మొరిగాల శ్రీను, చౌల్లేటి నరేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిట్ట సాయికుమార్, నాయకులు నకిరేకంటి శ్రీను, అన్నందాసు విద్యాసాగర్ ఉన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటన



పాఠశాలను పరిశీలిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం

రామన్నపేట : మండలంలోని సర్నేనిగూడెం, ఎన్నారం గ్రామాల్లో శనివారం స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటించింది. గ్రామాల్లో జుబేదాబేగం, వనజ, నాగబాబు, మురళీలతో కూడిన బృందం గ్రామపంచాయతీలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, హెల్త్‌సెంటర్ల నిర్వహణ తీరును పరిశీలించారు. వివిధ వార్డుల్లోని గృహాలను సందర్శించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల వాడకం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత కోసం గృహాల వారు తీసుకుంటున్న జాగ్రత్తలను తెలుసుకున్నారు. వారి వెంట ఎంపీడీఓ ఎ.రాములు, ఎంపీఓ రవూఫ్‌అలీ, ప్రత్యేక అధికారి ఆశిష్‌రాఘవ, కార్యదర్శులు ఖదీర్, సుధ, చంద్రశేఖర్, పాలెం స్వామి ఉన్నారు.

దివ్యాంగుల ఆశ్రమం తనిఖీ



టేకులసోమారంలోని దివ్యాంగుల ఆశ్రమంలో ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న జడ్జి సబిత

వలిగొండ : మండలంలోని టేకులసోమారంలో గల సాధన మానసిక దివ్యాంగుల ఆశ్రమాన్ని శనివారం రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి సబిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో దివ్యాంగులకు అందిస్తున్న సౌకర్యాలను ఆహార పదార్థాలను పరిశీలించి పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆశ్రమ నిర్వాహకులను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

వలిగొండ : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట ఎంపీడీఓ జలంధర్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలి



బీబీనగర్ : సమావేశంలో మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి



రామన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న దోనూరు వీరారెడ్డి

బీబీనగర్ : గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నిర్వహించిన ఎన్నికల కార్యశాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, స్థానిక సంస్థ ఎన్నికల్లో వార్డు స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ అభ్యర్థులు గెలుచుకునేలా కార్యకర్తలు పనిచేయాలన్నారు. సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర యువమోర్చా ఉపాధ్యక్షుడు అంబటి తరుణ్‌రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు గోపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రభాకర్, మండల అధ్యక్షుడు సందానందంగౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం

ఆలేరురూరల్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య అన్నారు. శనివారం పట్టణంలో మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన పార్టీ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో మండల కన్వీనర్ బోగ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్ అమరేందర్, కామిటికారి కృష్ణ, సత్యం, కుమ్మరిండ్ల లక్ష్మి, జాలపు సురేందర్ రెడ్డి, బైరి మహేందర్, ఎం.రాజు, పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని స్థానిక ఎన్నికల ప్రభారి కొప్పుల యాదిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తుందన్నారు. అనంతం కార్గిల్ దివస్ సందర్భంగా సైనిక కుటుంబాలను సన్మానించారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, తుమ్మల మురళీధర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి జి.సోమనర్సయ్య, జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి, బొబ్బల ఇంద్రారెడ్డి, బండారు సత్యనారాయణ, దయ్యాల కుమారస్వామి, మత్స్యగిరి, సత్తిరెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

భూదాన్‌పోచంపల్లి : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలని బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యవర్గసభ్యుడు వేముల అశోక్ అన్నారు. శనివారం పట్టణంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనంతరం హామీలను అమలు చేయకుండా ఏవిధంగా మోసం చేసిందో క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, గంజి బస్వలింగం, చెరుకు వెంకటేశం, గుండ్ల రాజుయాదవ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు సుర్వి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు ముద్దం హరీష్, గంగదేవి విజయ్, శ్రీనాథ్, చంద్రవాస్, భగవాన్, మల్లారెడ్డి, జంగారెడ్డి, దామోదర్‌రెడ్డి, పాల్గొన్నారు.

మోటకొండూర్ : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కార్యకర్తలు సత్తా చాటాలని మండల ప్రభారీ బంధారపు లింగస్వామి, మండల అధ్యక్షుడు యెల్లంల శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ముందస్తు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, పీసరి తిరుమలరెడ్డి, తండ కృష్ణగౌడ్, చిర్ర రవీందర్, గాజుల బాలరాజు గౌడ్, పల్లా జితేందర్, భైరపాక స్వామి, తదితరులు ఉన్నారు.

రామన్నపేట : స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని బీజేపీ మండల ప్రభారి దోనూరు వీరారెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల కార్యశాలలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రజలు బీజేపీ అభ్యర్థులను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నకిరేకంటి మొగులయ్య, మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జ్ తాటిపాముల శివకృష్ణ, నాయకులు మదూరి ప్రభాకర్‌రావు, పల్లపు దుర్గయ్య, అక్కెనపల్లి సైదులు, జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, బట్టె రమేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తాం

బొమ్మలరామారం : స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని బీజేపీ రాష్ట్ర నాయకుడు దాసరి మల్లేశం అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు రంగారావు, రాజేందర్‌రెడ్డి, మాదిరెడ్డి, శుభాష్‌రెడ్డి, వినోద్ నాయక్, రవీందర్‌రెడ్డి, రవిశంకర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఐదుగురిపై కేసు నమోదు

రామన్నపేట : పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదైంది. అందుకు సంబంధించిన వివరాలను ఎస్‌ఐ నాగరాజు శనివారం వెల్లడించారు. మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ సమీపంలోని ఓ ఇంట్లో శుక్రవారం రాత్రి పేకాట ఆడుతున్నట్లు సమాచారం తెలుసుకున్న అక్కడికి వెళ్లి ఐదుగురిని అదుపులోకి తీసుకొని 5సెల్‌ఫోన్‌లు, రూ.1450ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మహాసభల కరపత్రాలు విడుదల

చౌటుప్పల్ : వలిగొండ మండల కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించే సీపీఐ జిల్లా 4వ మహాసభకు సంబంధించిన కరపత్రాలను శనివారం పట్టణంలో ఆ పార్టీ నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యుడు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మోత్కూరు : మండల కేంద్రంలోని శ్రీవిద్యానికేతన్ ఆవరణంలో దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన శనివారం మోత్కూరు ప్రజాభారతి సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో సర్వే నంబర్ 8లో గల ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకుడు చెక్క వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పొన్నబోయిన ప్రవీణ్, భవాని, యాదమ్మ, ఉపేందర్, శంకరయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

భువనగిరి : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి, జననీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 400 నోటుపుస్తకాలు, బీపీ చెకప్ మిషన్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ సీఐ రమేష్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పలుగుల ఆగేశ్వర్‌రావు, జననీ ఫౌండేషన్ అధ్యక్షుడు పడమటి జగన్మోహన్ రెడ్డి, క్లబ్ కార్యదర్శి తవిటి వెంకటనారాయణ, కోశాధికారి దేవేంద్రచారి బాలయ్యయాదవ్, వెంకటేశం, శ్రీనివాస్‌రావు, వనజ పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండలంలోని చాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యోగక్షేమం వహామ్యహం అనే చారిటిట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో శనివారం ఉచితంగా నోట్‌పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి, హెచ్‌ఎం మోర బాలగంగాధర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యరాజు, రమేష్, నస్రీన్ తదితరులు ఉన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

మోత్కూరు : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞానదర్శిని ఫౌండర్ టి.రమేష్ అన్నారు. శనివారం మండలంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో విజ్ఞానదర్శిని ఆధ్వర్యంలో సైన్స్ అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ఫౌండర్ రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బొల్లి ఆదామ్‌రాజు, ప్రధాన కార్యదర్శి ఎండీ.అలీ, ప్రశాంత్, జ్ఞానేశ్వర్, కేజీబీవీ ఇన్‌చార్జ్ ఉపాధ్యాయురాలు ఎం.సుజాత, జ్ఞానసుందరి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

మోత్కూరు : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పసునూరి సుధాకర్, జిల్లా మాజీ కార్యదర్శి డి.వెంకటయ్య, శ్రీనివాసరావు, నాయకులు బత్తిని రామకృష్ణ, ఆనందకుమార్, రాంప్రసాద్, అంజయ్య, రాములు, నర్సయ్య పాల్గొన్నారు.